# వరంగల్ వాయిస్

*Evening Daily*

సంపుటి : 04 | సంచిక : 53

పేజీలు : 09 | వెల: రూ.5/-

సోమవారం

నవంబర్ 11, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## కారుణ్యమూర్తి..
## కొలిపాక వెంకటస్వామి

- పేదల వైద్యుడిగా గుర్తింపు
- సమాజ సేవలో నిమగ్నం
- పాత పెన్షన్ విధానం కోసం పోరాటం
- తన సేవలకు వైద్యరత్న పురస్కారం

7లో..




# హార్ధిక శుభాకాంక్షలు

మా ఆప్త మిత్రుడు, PHS Project Private Ltd. MD పడిదల నవీన్ కుమార్ గారు మలేషియాలోని తెలంగాణా అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలలో పాల్గొని మలేషియా ప్రైమ్ మినిస్టర్, చీఫ్ అడ్వయిజర్ దాతో రోష్మీ ఇసాక్ మరియు తెలంగాణ ఐ.టి. మినిస్టర్ శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గార్ల చేతుల మీదుగా YOUNG ENTREPRENEUR & BUSINESS MAN అవార్డు అందుకున్న శుభ సందర్భంగా వారికి ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు ...









నరహరి యాదవ్

PHS
PROJECTS PVT LTD

వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 53
పేజీలు : 09 | వెల: రూ.5/-
సోమవారం
నవంబర్ 11, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## నిరుపేదల అభ్యున్నతికి చిత్త శుద్ధితో కృషి చేయాలి

- సంపూర్ణత అభియాన్ పై అవగాహన కల్పించాలి
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

2లో..



# నో ఎంట్రీ

## వాకర్స్ కు ఉచిత ప్రవేశం బంద్




### భద్రకాళి బండ్ పై అడ్డుకుంటున్న ప్రైవేట్ యాజమాన్యం
### మంత్లీ పాస్ లు తీసుకోవాలంటూ ఆర్డర్
### ఆందోళనలో వాకర్స్
### ఆరోగ్యం కోసం వస్తే ఇదేంటంటూ ఆగ్రహం
### వినయ్ భాస్కర్ ప్రభుత్వ విప్ గా ఉన్నప్పుడే ఉచిత ప్రవేశానికి అనుమతి

రేషన్ ఉచితం.. విద్యుత్ ఉచితం.. వైద్యం ఉచితం..మహిళలకు బస్సు ప్రయాణం ఉచితం..కాని ఆరోగ్యంకోసం ప్రతి రోజు తెల్లవారు జామునే భద్రకాళి బండ్ కు వచ్చే వాకర్స్ కు మాత్రం ఉచిత ప్రవేశం లేదంటూ అడ్డుకుంటున్నారు. ఇదేమి విచిత్రమో అర్థం కాని పరిస్థితిని వాకర్స్ ఎదుర్కొంటున్నారు. ఇంతకాలం ఉచిత ప్రవేశం కల్పించిన ప్రైవేట్ యాజమాన్యం కొత్తగా ట్యాంక్ బండ్ ప్రవేశ ద్వారం వద్దే వాకర్స్ కు ఉచిత ప్రవేశం బంద్ అంటూ బోర్డును ఏర్పాటు చేసి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ గా వినయ్ భాస్కర్ ఉన్న సమయంలోనే వాకర్స్ కు ఉదయం 5నుంచి 7 గంటల వరకు భద్రకాళి బండ్ పై ఉచిత ప్రవేశం కల్పించేలా యాజమాన్యంతో ఒప్పించారు. ఈ మేరకు వృద్ధులు, యువకులు, మహిళలు ఎంతో మంది నిత్యం బండ్ పై వాకింగ్ చేస్తున్నారు. అనంతరం టైమింగ్ ను కుదించి ఉదయం 5నుంచి 6.30గంటల వరకు మాత్రమే ఉచితం అంటూ ప్రకటించారు. ఈమేరకు వాకర్స్ కూడా యాజమాన్యానికి సహకరించారు. ఇప్పుడు మాత్రం వాకర్స్ కు ఉచిత ప్రవేశం లేదంటూ బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు మంత్లీ పాస్ ఉంటేనే లోనికి అనుమతిస్తామంటూ ప్రధాన గేటు వద్దే అడ్డుకుంటున్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి

వివరాలు2లో..



8లో..

## ప్రజల సంక్షేమమే పరమావధి

- మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటన
- జనం నుంచి వినతుల స్వీకరణ
- ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశం

## బాలికల చదువు సమాజానికి వెలుగు

- గురుకుల విద్యకు ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి




2లో..



కార్తీకమాస శోభ...

8లో..

## వెంకన్న జాతర

- 14 నుంచే బుగులోని జాతర
- 18 దాకా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు
- భారీ సంఖ్యలో పోటెత్తనున్న భక్తులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

# నో ఎంట్రీ

## వాకర్స్ కు ఉచిత ప్రవేశం బంద్

- భద్రకాళి బండ్ పై అడ్డుకుంటున్న ప్రైవేట్ యాజమాన్యం
- మంత్లీ పాస్ లు తీసుకోవాలంటూ ఆర్డర్
- ఆందోళనలో వాకర్స్
- ఆరోగ్యం కోసం వస్తే ఇదేంటంటూ ఆగ్రహం
- వినయ్ భాస్కర్ ప్రభుత్వ విప్ గా ఉన్నప్పుడే ఉచిత ప్రవేశానికి అనుమతి




**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** నడకతో మీ శ్వాస రేటు పెరుగుతుంది.. ఆక్సిజన్ రక్తప్రవాహంలో వేగంగా ప్రయాణించేలా చేస్తుంది.. వ్యర్థ పదార్థాలను తొలగించడానికి, మీ శక్తి, సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నడక గుండె జబ్బులను దూరం చేస్తుంది. హృదయ స్పందన రేటును పెంచుతుంది. రక్తపోటును తగ్గిస్తుంది. గుండెను బలపరుస్తుంది. నడక సహజమైన నొప్పి నివారిణి ఎండార్ఫిన్‌లను శరీరానికి విడుదల చేస్తుంది. ప్రజలు రోజులో ఎంత ఎక్కువ అడుగులు వేస్తే, వారి మానసిక స్థితి అంత మెరుగ్గా ఉంటుంది. నడకతో ఇవే కాకుండా మరెన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అందుకే డాక్టర్లు ప్రతి రోజు 30నుంచి 60 నిమిషాలపాటు వాకింగ్ చేయాలంటూ సూచిస్తున్నారు. ఇంతటి ప్రాముఖ్య కలిగిన వాకింగ్ కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉంది.

### బండ్ పై నో ఎంట్రీ..

భద్రకాళి బండ్ పైకి వాకర్స్ రాకుండా అడ్డుకుంటున్నారు. గేటు మూసివేసి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉచిత ప్రవేశం కల్పించిన యాజమాన్యం కొత్తగా నెల పాసులు తీసుకోవాలంటూ ఒత్తిడి చేస్తున్నారు. వాకర్స్ విషయంలో సానుకూలంగా వ్యవహరించాలంటూ సూచిస్తున్నప్పటికీ వారిలో మార్పు రావడంలేదు. ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు వాకర్స్ అంతా కలిసి యాజమాన్యంతో చర్చించినప్పటికీ ససేమిరా అంటున్నారు. ప్రధాన గేటు వద్దే వాకర్స్ కు ఉచిత ప్రవేశం లేదంటూ బోర్డు ఏర్పాటు చేసి వారిని లోపలికి రాకుండా అడ్డుకుంటున్నారు.

### ప్రభుత్వం మారగానే..

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ గా దాస్యం వినయ్ భాస్కర్ ఉన్న సమయంలోనే వాకర్స్ కు ఉదయం 5నుంచి 7 గంటల వరకు భద్రకాళి బండ్ పై ఉచిత ప్రవేశం కల్పించేలా యాజమాన్యంతో ఒప్పించారు. ఆయన ఎమ్మెల్యే ఉన్నన్ని రోజులు వాకర్స్ కు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు. వినయ్ భాస్కర్ ఓటమి పాలై కాంగ్రెస్ పార్టీనుంచి నాయిని రాజేందర్ రెడ్డి గెలిచినప్పటినుంచి ఉచిత ప్రవేశం బంద్ అంటూ బండ్ యాజమాన్యం ప్రకటిస్తూ వచ్చింది. గతంతో కూడా వాకర్స్ ను అడ్డుకోవడంతో వారు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి విన్నవించుకున్నారు. ఈ మేరకు నాయిని బండ్ యాజమాన్యంతో మాట్లాడడంతో వారు వెనక్కి తగ్గినట్లే తగ్గారు. మళ్లీ ఇప్పుడు నెల పాసులు తీసుకోవాలంటూ తిరిగి ఒత్తిడి తీసుకొస్తున్నారు. పాస్ లేకుంటే బండ్ పైకి అనుమతించమంటూ హుకుం జారీ చేస్తున్నారు. గత నెల రోజులుగా వాకర్స్ ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆరోగ్యం కోసం వాకింగ్ చేసేందుకు వస్తున్న వారిని లోపలకి రాకుండా గేటును మూసివేసి అవమానానికి గురి చేస్తున్నారు.

### గతంలో మాదిరిగానే..

గతంలో మాదిరిగా వాకర్స్ కు ఉచిత ప్రవేశం కల్పించాలని వాకర్స్ కోరుతున్నారు. పాసులు తీసుకోవాలంటూ ఇబ్బందులకు గురి చేయరాదంటున్నారు. గతంలో నిర్ణయించిన సమయం ప్రకారం ఉదయం 6.30 గంటల తర్వాత వచ్చిన వారినుంచి ప్రవేశ రుసుం వసూలూ చేయాలంటూ వాకర్స్ సూచిస్తున్నారు. దాస్యం వినయ్ భాస్కర్ ఎమ్మెల్యే ఉన్న సమయంలో ఉచిత ప్రవేశం కల్పించిన యాజమాన్యం నేడు కావాలనే వాకర్స్ ను ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ మండిపడుతున్నారు.

### సొమ్మొకడిది..

నగర సుందరీకరణలో భాగంగా స్మార్ట్ సిటీ నిధులతో భద్రకాళి బండ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సంవత్సరాలుగా పనులు సా.. గుతూనే ఉన్నాయి. ఇంకా పలు పనులు పెండిగ్ లోనే ఉన్నాయి. బండ్ పర్యవేక్షణ బాధ్యతలను ప్రైవేట్ యాజమాన్యానికి అప్పగించారు. సుచిర్ ఇండియా ముందుకు వచ్చి ట్యాంక్ బండ్ ను లీజుకు తీసుకుంది. అయితే మెయింటనెన్స్ కష్టంగా మారిందని, సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక పోతున్నామంటూ సాకుగా చూపిస్తూ వాకర్స్ పై నెల పాసుల బండను వేసేందుకు యాజమాన్యం సిద్ధపడుతోంది. అయితే దీనిని వాకర్స్ ముక్త కంఠంలో వ్యతిరేకిస్తున్నారు. ఆరోగ్యం కోసం సాగించే నడకు అడ్డుకోవద్దంటూ సూచిస్తున్నారు. ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి బండ్ నిర్మాణం చేస్తే దాని నిర్వహణకోసం తీసుకు తీసుకుని వాకర్స్ ను అడ్డుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సొమ్ము ఒకడికి..సోకు ఒకడిది అన్నట్లుగా పరిస్థితి మారిందంటున్నారు. ఈ విషయంలో కుడా అధికారులు, వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకొని వాకింగ్ కు వచ్చే వారికి ఉచిత ప్రవేశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# బాలికల చదువు సమాజానికి వెలుగు

- గురుకుల విద్యకు ప్రాధ్యాన్యతనిస్తున్న ప్రభుత్వం
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. మహనీయుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ లో నిర్వహించిన మైనార్టీ వెల్ఫేర్ డే వేడుకల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలికల చదువు సమాజానికి వెలుగు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యకు అధిక ప్రాధాన్యతము ఇస్తుందని అన్నారు. గురుకుల విద్యాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను నెలకొల్పా బోతుందని పేర్కొన్నారు. గతంలో విద్యాశాఖ మంత్రిగా తాను ఉన్నప్పుడు మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు కృషి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో 1000కి పైగా గురుకులాలు ఉన్నాయని, ఇందులో చదువుతున్న ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 1,25,000 ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని, భవిష్యత్తులో సమాజ అభివృద్ధిలో భాగం కావాలని విద్యార్థినులకు సూచించారు. ఆడవారికి అవకాశం ఇస్తే ఆకాశమే హద్దుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని స్పష్టం చేశారు. బాలికలు విద్యను సాధనంగా చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. బాగా చదువుకుని తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.

# నిరుపేదల అభ్యున్నతికి చిత్త శుద్ధితో కృషి చేయాలి

- సంపూర్ణత అభియాన్ పై అవగాహన కల్పించాలి
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



**వరంగల్ వాయిస్, ములుగు :** మారుమూల వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలని, 2028 సంవత్సరం నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానంలో ఉండే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా పర్యటన లో భాగంగా ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ గారికి, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, ఎస్పీ శబరిష్, ఐటీడీఏ పీఓ.చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ ఎన్.వెంకటేష్ లు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అక్కడ నుంచి బయలు దేరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం వెంకటాపూర్ మండలంలోనీ లింగాపూర్ గ్రామం నంది పహాడ్ గుత్తి కాయ గూడెంలో సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి చేయబడిన స్వచ్ఛమైన తాగునీటి కోసం బోర్‌వెల్, వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ టాయిలెట్లు, కమ్యూనిటీ షెడ్, కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కేంద్ర హోం వ్యవహారాల శాఖ పీఎస్ ఆంధ్ర వంశీ, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రాలతో కలసి పరిశీలించారు. లింగాపూర్ గ్రామంలో రైతులతో మరియు మహిళా స్వయం సంఘాలతో గర్భిణి స్త్రీలతో వారికి కేంద్రం నుంచి, రాష్ట్రం నుంచి అందుతున్న పథకాల గురించి చర్చించారు. మంత్రి, పీఎస్ లను శాలువాతో కలక్టర్ సత్కరించారు. ఆదివాసీ చిత్రాలకు సంబంధించిన జ్ఞాపకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

3

WARANGALVOICE

www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, నవంబర్ 11, 2024


# మాజీ మంత్రి కేటీఆర్ మాటలు సిగ్గుచేటు

**➲ కూరపాటి వెంకట్ నారాయణ**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావు నిన్నటి రోజు హనుమకొండలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గాలకు స్థానిక సంస్థలలో 42 శాతం అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ కూరపాటి వెంకట్ నారాయణ అభిప్రాయపడ్డారు. సోమవారం ఆయన సొంత గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు అనేక త్యాగాలు చేసి 1200 మంది ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు మీ కుటుంబ, వారసత్వ, ఆధిపత్య, నిరంకుశ పాలన సాగించిన మీకు, మీ కుటుంబానికి వెనుకబడిన కులాల గురించి, ప్రజాస్వామ్యం గురించి, రాజ్యాంగ విలువల గురించి గానీ మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి నిరంకుశ పాలన సాగించిన మీ కుటుంబానికి ప్రజాస్వామ్య విలువల గురించి ప్రజల హక్కుల గురించి మాట్లాడమంటే హాస్యాస్పదమని అని దుయ్యబట్టారు. అధికారం రాగానే ఎంతో ఆర్భాటంతో తెలంగాణ కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించి ఆ గణాంకాలను కేవలం కుటుంబ ఆధిపత్య రాజకీయాల కొరకు మాత్రమే ఉపయోగించుకొని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలను నట్టేట ముంచింది మీరు కాదా అని ప్రశ్నించారు. బంగారు తెలంగాణ నిర్మాణం చేస్తామని అప్పుల తెలంగాణ చేసి భ్రష్టు పట్టించింది ఎవరని ప్రశ్నించారు. నిరాశ నిస్పృహలకు గురైన తెలంగాణ ప్రజలు ముఖ్యంగా వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి 10 నెలలు గడిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం అణగారిన బీసీ వర్గాలకు తగిన విధంగా న్యాయం చేస్తుందని ప్రజలు ఆశించారు. వారి ఆశలు అడియాసలు అయినప్పుడు తప్పకుండా ప్రజలు తగిన విధంగా స్పందించక తప్పదని కూడా కూరపాటి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో దయాల సుధాకర్, బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గునిగంటి శ్రీనివాస్ గౌడ్, లీగల్ సెల్, వైస్ చైర్మన్ రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్, చెన్నూరి రమేష్, వరంగల్ ఉమ్మడి జిల్లా న్యాయవాదుల కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్, బగ్గిరాజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కూడా పాల్గొన్నారు.

# గొర్రెలపై వీధి కుక్కల దాడి

**మృతి చెందిన 35 గొర్రెలు**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఓ గొర్రెల కొట్టంపై వీధి కుక్కలు స్వైర విహారం చేసి 35 గొర్రెలను హతమార్చిన సంఘటన మహబూబాబాద్ జిల్లా గాంధీ పురం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దేవన బోయిన ఐలయ్య తన ఇంటి సమీపంలో ఉన్న గొర్రెల కొట్టంలో నిద్రిస్తున్న గొర్రెల మందపై అర్ధరాత్రి వీధి శునకాలు గుంపులు గుంపులుగా ప్రవేశించి గొర్రెల మంద పై దాడి చేయడంతో అక్కడికక్కడే 35 గొర్రెలు మృతి చెందగా మరో 10 గొర్రెలకు గాయాలయ్యాయి. కుక్కలు దాడి చేయడంతో గొర్రెల అరుపులకు యజమాని నిద్ర లేచి గొర్రెల కొట్టం దగ్గరికి వచ్చి చూసి దాడి చేస్తున్న శునకాలను తరిమి లైట్లు వేసి కొట్టంలోకి వెళ్లి చూడగా గొర్రెలు మృతి చెంది అచేతనంగా పడి ఉండడంతో కన్నీరు మున్నీరయ్యారు. గ్రామంలో వీధి శునకాలు స్వైర విహారం చేసి జనాలు, మూగజీవాలపై దాడి చేసి హతమారుస్తున్నా కుక్కలను అరికట్టే నాథుడే లేరా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొర్రెల మృతితో ఐలయ్య రూ.3 లక్షల 50 వేల ఆర్థిక నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తనని ఆదుకోకపోతే ఆత్మహత్య శరణ్యమని వాపోయారు.

# నకిలీ జర్నలిస్టులను అరికట్టాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లాలో ఇటీవల కొంతమంది కనీసం సంస్థ ఐడీ కార్డు, అక్రిడిటేషన్ లేకుండా వాహనాలపై ప్రెస్ స్టికర్లు అంటించుకొని, ప్రజలను, అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చాయని జిల్లాకు చెందిన జర్నలిస్టులు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా అనేక గ్రూప్ లు ఏర్పాటు చేసి అందులో కూడా వర్కింగ్ జర్నలిస్టులను భాగస్వామ్యం చేసి, ఇక్కడ జర్నలిస్టులే లేని, ప్రచురితం కాని ఆన్ లైన్ పత్రికలకు అధికారులపై తప్పుడు సమాచారం అందజేస్తున్నారన్నారు. వారి స్వప్రయోజనాల కోసం జిల్లా అధికారులను, మండల స్థాయి, గ్రామ స్థాయి వరకూ ఎవరినీ వదలకుండా ఆర్థికంగా, సామాజికంగా బ్లాక్ మెయిల్ చేస్తూ గ్రూప్ లలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టు విలువలను దిగజార్చుతూ పబ్బం గడుపుతున్న కొంతమంది నకిలీ జర్నలిస్టులపై, వారి క్రిమినల్ నేపథ్యంపై పూర్తి వివరాలు సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ రాంనాథ్ కేకన్ ను జిల్లా జర్నలిస్టులు సోమవారం కలసి వినతి పత్రం అందజేశారు.

# పేపర్ ప్రకటనలకే పరిమితమైన అంబులెన్స్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలానికి అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తానని, దీనికి అవసరమైన నిధులు కేటాయించినట్లు స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గెలిచిన రోజు నుంచి చెబుతున్నా నేటి వరకు అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ఎమ్మెల్యే మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరహర శెట్టి రామకృష్ణ ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో అత్యవసరమైన అంబులెన్స్ లేకపోవడం వల్ల ప్రమాదానికి గురైన వారు చాలా మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంబులెన్స్ విషయంలో గతంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అంబులెన్స్ కు నిధులు కేటాయించామని చెప్పడం తప్ప, ఇప్పటి వరకు ఆంబులెన్స్ జాడే లేకుండా పోయిందని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి అంబులెన్స్ ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు బాసాని విద్యాసాగర్, కొత్తపెల్లి శ్రీకాంత్, అనుమాండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక మహా దీపోత్సవం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో పారిజాతం రాజేశ్వర్ రావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష కార్తీక మహా దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మహాగణపతి పూజ, ఏకాదశ మహారుద్రాభిషేకం, శ్రీ లక్ష్మీ నారాయణ, శివపార్వతుల కల్యాణం, నంది, నాగ, బిల్వ, రుద్ర, కుంభ, సింహ, నక్షత్ర హారతులతో లక్ష కార్తీక మహా దీపోత్సవం వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా జరిపారు. ఎమ్మెల్యే మురళీనాయక్ ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొని శివలింగానికి అభి షేకాలు నిర్వహించి, పార్వతీ పరమేశ్వరులు, లక్ష్మీనారాయణ స్వామివారికి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించి తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు.

# పాఠశాలకు ఎన్ఆర్ఐ పుస్తకాల బహూకరణ




**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ మౌలానా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయ బృందంతో నివాళులు అర్పించారు. చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పాఠ్య పుస్తకం కొనుక్కో అని అన్న కందుకూరి వీరేశలింగం పంతులు ఆలోచనను ఆచరణలో పెడుతూ ప్రవాస భారతీయ వాసవి సంఘం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలకు దాదాపు రూ.30 వేల విలువ గల కథల పుస్తకాలను విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగింది. చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ నిర్వహించే విద్యా కార్యక్రమాలను, ప్రయోగాత్మక విద్యను, సోషల్ మీడియాలో చూసి ప్రభావితులై ముఖ పరిచయం కూడా లేకున్నా వారు ఈ పుస్తకాలను పాఠశాలకు కొరియర్లో పంపించడం జరిగింది. ఈ సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ఈరోజు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం, జాతీయ విద్యాదినం పురస్కరించుకొని విద్యార్థిని, విద్యార్థులకు వాసవి సంఘం పంపించిన పుస్తకాలను పరిచయం చేయడం జరిగింది. ఈ పుస్తకాలతో గ్రంథాలయాన్ని విద్యార్థులకు వాడుకలోకి తేవాలని అనుకుంటున్నట్లు తెలిపారు. పుస్తకాలను అందించిన ప్రవాస భారతీయ వాసవి సంఘానికి ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచు రాజకుమార్, బత్తుల రవీందర్, అంగన్వాడీ టీచర్స్ భీముది లక్ష్మీ, నందిపాటి సంధ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం 200-04వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, హరి ప్రసాద్, సత్య కుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, భిక్షపతి, సాంబయ్య, సంతోష్, నరసయ్య, సాంబయ్య, శౌరి అసంతీన, సంగీత, విజయ, మంజుల, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో స్టూడియో ప్రారంభం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన పెంబర్తి విజయ్ కూతురు ఆసిత పేరుతో మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఏర్పాటుచేసిన డిజిటల్ ఫొటో స్టూడియోను ప్రముఖ వ్యాపారవేత్త కుసుమ వెంకటకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొగిలి–పద్మ, వినయ్–స్వర్ణ, తోజు, వినోద్, రాజేష్, శేషి, గణేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నియోజకవర్గ స్థాయి కార్యశాల



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీజేపీ తెలంగాణ సంస్థాగత ఎన్నికల కోసం పార్టీ కార్యకర్తలను సిద్ధం చేయడానికి రాష్ట్ర శాఖ సూచన మేరకు సోమవారం బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అధ్యక్షతన సంస్థాగత ఎన్నికల పర్వం–2024, నియోజకవర్గ స్థాయి కార్యశాల తూర్పు నియోజకవర్గ పార్టీ కార్యలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యశాలలో వరంగల్ జిల్లా బీజేపీ సంస్థాగత ఎన్నికల సహాధికారి గడల కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల సంయోజక్, సహ సంయోజక్, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## లక్ష దీపోత్సవానికి రావాలని మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని వేయిస్తంభాల గుడిలో నవంబర్ 15న నిర్వహించనున్న లక్ష దీపోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా దేవాలయం ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆహ్వానించారు. ఈ మేరకు వరంగల్ ఓ సిటిలోని క్యాంప్ ఆఫీసులో మంత్రి సురేఖకు వారు ఆహ్వానపత్రికను అందించారు. కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలపై మంత్రి సురేఖ ఆరా తీశారు. ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సామూహిక కార్తికమాస దీపోత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, విశేష పూజల వివరాలను మంత్ర సురేఖ ప్రధానార్చకుడిని అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జాతీయ విద్యా దినోత్సవంలో భాగంగా మౌలానా అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్, డీఎండబ్లూఓ మురళీధర్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవం

- హాజరైన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని ఓగ్లాపూర్ ఎస్ బీఐటీ వద్ద గల మైనారిటీ పాఠశాల, కళాశాలలో అబు కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరంచుకొని జాతీయ విద్యాదినోత్సవం, మైనారిటీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ నాటి పిల్లలు దేశానికి రేపటి పౌరులు, పిల్లలు మహనీయుడైనటువంటి అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, మొదటి విద్యా శాఖమంత్రిగా వారు చేసిన సేవల్ని మరిచిపోకుండా స్ఫూర్తిని తీసుకొని జీవితంలో ఎదగాలని తెలిపారు. ముస్లిం సమాజం నుంచి అబ్దుల్ కలాం ఆజాద్ దేశానికి చాలా సేవలు చేశారని, పిల్లలు కూడా ఆ స్థాయిలో ఎదగాలని, తల్లి దండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని తెలిపారు. చదువుతో పాటు ఆటపాటలతో రాణించాలని కోరారు. పాఠశాల చక్కగా నడుస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంపు చేసిందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు, మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం, ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైలాని బాబా దర్గా పీఠాధిపతి, జనాబ్ సైలాని బాబా పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కాన్ఫరెన్స్ హాల్ లో దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలను చల్లి అంజలి ఘటించారు. సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను డీసీపీలు రవీందర్, సలీమా, ఏసీపీలు తిరుమల్, దేవేందర్ రెడ్డి, తిరుపతి, కిషోర్ కుమార్, కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరి ష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు చైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, పోలీస్ అధికారులను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీలతను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. హసన్ పర్తి మండలం మునిపల్లి లో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక ను తమకు అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలతోనే ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ వివాద సమస్యలు, అట్రాసిటీ కేసులకు పరిష్కారం లభిస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, జవహర్ లాల్ నాయక్, చుంచు రాజేందర్, రడపాక పరంజ్యోతి, సింగారపు రవి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల బాగుకై కుల గణన సర్వే



**వరంగల్ వాయిస్, పరకాల :** మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కులగణన కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారంగా రెండవ వార్డులోని బ్లాక్ నంబర్ 15, 16 ఎమ్యునేటర్లు వార్డు ఆఫీసర్ రవి, బీఎల్ఓ కే.పూర్ణిమలు నిర్వహిస్తున్నటువంటి సర్వేను పర్యవేక్షించి కుటుంబ సభ్యులను ఎలా ఆధారాలు సేకరిస్తున్నారని ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చారిత్రాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కులగణన అనేది మన రాష్ట్రంలో ప్రారంభమైందని, కుల గణన అనేది బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, మన ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో కులగణనపై హామీ ఇచ్చారు. కులగణను చేపట్టి ఆయా కులాల జనాభాను బట్టి రిజర్వేషన్లు కూడా పెట్టి సామాజిక న్యాయాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామని కచ్చితంగా హామీ ఇచ్చారని, కుల గణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో కేబినెట్ నిర్ణయం తీసుకొని పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపట్టినందున దీనిని ప్రజలందరూ స్వాగతించి సహకరించాలన్నారు. బడుగు, బలహీన వర్గాల బాగు కోసం కృషి చేస్తున్న ఈ సర్వే కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కాంగ్రెస్ నాయకులు బొచ్చురాజు, బొచ్చు క్రిష్ణఫర్, బొచ్చు బాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

**• ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి కర్ణన్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఎక్కువగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన సేవలను అందించాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి కర్ణన్ ఆదేశించారు. హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ముందుగా ప్రసూతి ఆసుపత్రిలోని స్కానింగ్ సెంటర్ ను సందర్శించి రోజుకు ఎన్ని టిఫా స్కానింగ్, గైనిక్ స్కాన్ లు చేస్తున్నది తెలుసుకొని వివరాలను టీ డయాగ్నస్టిక్ హబ్ పోర్టల్లో నమోదు చేయాలన్నారు. అనంతరం లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, ల్యాబ్, వార్డు, నవ జాత శిశువు సంరక్షణ కేంద్రం (ఎస్ఎన్ సీయూU), మిల్క్ బ్యాంకు, ఐసీటీసీ సెంటర్లను సందర్శించారు. ఆపరేషన్ థియేటర్, లేబర్ రూంలో ఉన్న వసతులను, పరికరాలను, గైనకాలజిస్టులు, అనస్తీషియాలు ఎంతమంది అందుబాటులో ఉన్నారని, ప్రతి రోజు ప్రసవాలు, ఇతర ఆపరేషన్లు ఎన్ని జరుగుతున్నాయో తెలుసుకున్నారు. కె షీట్ లను, ఇతర రికార్డులను పరిశీలించారు. వార్డులను సందర్శించి పేషెంట్ లతో మాట్లాడి అందుతున్న సేవల తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్ లో అందుబాటులో ఉన్న మందుల వివరాలను తెలుసుకొని అందుబాటులో లేని మందుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీ పీహెచ్సీ నుంచి జీఎంహెచ్ కు 3వ, 4వ చెక్అప్ పరీక్షలకు వచ్చేలా ఆశాలు, ఏఎన్ఎంలు చూడాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. విధుల్లో ఉన్న పీజీ విద్యార్థులు, శిక్షణలో ఉన్న నర్సింగ్, పారామెడికల్ విద్యార్థులతో మాట్లాడారు. ఆశాలు, ఏఎన్ఎం లతో సమావేశం నిర్వహించి ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓకు సూచించారు. వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి గైర్హాజరైన, సెలవులో ఉన్న వారి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య, సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, పీఓడీటీటీ డాక్టర్ కే.లలితాదేవి, ప్రొఫెసర్ రాజ్యలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ అంబరీశ్, పీఓఎంసీహెచ్ డాక్టర్ నాగ రాజు, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టర్ పై దాడిని ఖండిస్తున్నాం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి, కొడంగల్ డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని తెలంగాణ ఎన్జీవోల సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నామని వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్ తెలిపారు. దీనికి నిరసనగా వరంగల్ జిల్లా వ్యాప్తంగా రేపు జిల్లా ఉద్యోగులందరూ తెలంగాణ ఎన్జీవోల సంఘం నాయకత్వంలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన చేపడతారన్నారు. దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని, జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ ప్రతీక్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని, దానికి తెలంగాణ ఎన్జీవోల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలంగాణ ఎన్జీవోల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె వేణుగోపాల్, కేంద్ర సంఘ కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, జిల్లా టీఎన్జీవో నాయకులు పత్రికా ముఖంగా దాడి పట్ల నిరసన ప్రకటనను విడుదల జేశారు.

## గణపేశ్వరాలయంలో డీఎస్పీ దంపతుల పూజలు



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీక మాసం రెండో సోమవారం పురస్కరించుకొని భూపాలపల్లి డీఎస్పీ అవిరినేని సంపత్ రావు–విజయ దంపతులు జిల్లా ఎస్సీ డెవలప్ మెంట్ అధికారి రాజబోయిన సునీత–శ్రీశైలం దంపతులు గణపతి స్వామికి మహా రుద్రాభిషేకం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించిన అఖండ కార్తీక దీపోత్సవంలో పాల్గొని వారు దీపారాధన చేశారు. అలాగే, వేకువ జాము నుంచే శివ భక్తులు శివయ్యను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ దంపతులు దర్శర అనంతరం పశువులకు మేత తినిపించారు. అనంతరం డీఎస్పీ దంపతులను శాలువాలతో సన్మానించారు.

# ఎంఎల్ హెచ్ పీలను రెగ్యులర్ చేయాలి

**➲ డాక్టర్ పుట్ట మహేందర్ రావు డిమాండ్**



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** పల్లె దవఖాన వైద్యాధికారులు వేతనం రూ. 54000 చెల్లించాలని, ఎంఎల్ హెచ్ పీ.పేరును మార్చి పల్లె దావాఖన మెడికల్ ఆఫీసర్ (పీడీఎంఓ) పెట్టాలని డాక్టర్. పుట్ట. మహేందర్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ లో 2020 నుంచి పలు దఫాలుగా ఎంఎల్ హెచ్ పీ పల్లె దావఖన రిక్రూట్ మెంట్ జరిగిందని, అలా చేరిన మెడికల్ ఆఫీసర్లందరినీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో సోమవారం డాక్టర్. పుట్ట మహేందర్ రావు అధ్యక్షత సమావేశం జరిగింది. ఎంఎల్ హెచ్ పీ( మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్) పల్లె దావఖన యూనియన్ సమావేశం త్వరలో నిర్వహించడం జరుగుతుందని సభాముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్.శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లె దావఖన వైద్యాధికారులకు సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరి చదువులలో తేడాలు ఉన్నప్పటికీ, అందరూ చేసే పని ఒకటే, కానీ పల్లె దావఖన వైద్యాధికారులకు ప్రస్తుతం వేతనం రూ.40 వేలు తక్కువ వేతనం ఇస్తున్నారని, ఎలాంటి షరతులు లేకుండా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారికి 54,000/– ఇస్తున్నారు. కాబట్టి, పల్లె దావఖన వైద్యాధికారులకు కూడా ఇవ్వాలని అన్నారు. మిగిలిన రాష్ట్రాల్లో కూడా పల్లె దావఖన వైద్యాధికారులకు ప్రతి నెలకు రూ.54,000 వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఫీల్డ్ లెవల్ లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో పల్లె దావఖన వైద్యాధికారులు డాక్టర్ పుట్ట మహేందర్ రావు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ శివశంకర్, డాక్టర్ లహర్ గాంధీ, డాక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సమస్యల పరిష్కారంపై శ్రద్ధ వహించండి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**



**వరంగల్ వాయిస్, బల్దియా :** శానిటేషన్ సమస్యల పరిష్కారంపై శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని వివిధ సంబంధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. అనంతరం టౌన్ ప్లానింగ్ శానిటేషన్ విభాగాల పనితీరుపై నిర్వహించిన రివ్యూ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన నత్తనడకన సాగుతుందని అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్ ఇప్పటి వరకు పరిశీలించిన దరఖాస్తుల వివరాలను టీపీఎస్ ల వారీగా సమీక్షించారు. శానిటేషన్ సంబంధ అంశాల పై సమీక్షించిన కమిషనర్ గ్రీవెన్స్ లో శానిటేషన్ సంబంధ ఫిర్యాదులు పెరుగుతున్నాయని, క్షేత్ర స్థాయిలో పక్కాగా పరిష్కారం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డా.రాజా రెడ్డి, హెచ్ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఎంహెచ్ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ అధికారులపై దాడులు హేయమైన చర్య





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వికారాబాద్ కలెక్టర్, అదనపు కలక్టర్, కడా ప్రత్యేక అధికారి కొండగల్ తహశీల్దార్, ఇతర రెవెన్యూ సిబ్బందిపై దాడి హేయమైన చర్య అని ట్రెసా అధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి అన్నారు. ఫార్మా కంపెనీ భూసేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామసభలో పాల్గొనడానికి వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, కడా ప్రత్యేక అధికారి, కొండగల్ తహశీల్దార్, ఇతర రెవెన్యూ సిబ్బందిపై దాడిని ట్రెసా తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇలాంటి హీనమైన చర్యల వల్ల ఉద్యోగులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కాబట్టి, ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది వికారాబాద్ జిల్లాలో జరిగిన దాడికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా విధులు బహిష్కరించాలి నిర్ణయించారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ ఉద్యోగులందరు నల్లబాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, నిరసన తెలపాలని నిర్ణయించడం జరిగిందని ట్రెసా అధ్యక్షుడు వంగా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్, ట్రెసా రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ రియాజుద్దిన్, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ హైదరాబాద్ జి రాజకుమార్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ ట్రెసా వరంగల్ తెలిపారు.

## క్రీడా పరికరాల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏవీవీవి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు దాచేపల్లి శ్యామ్ సుందర్, కిరణ్, నవీన్, గోపాల్, వెంకన్న మిత్ర బృందం పాఠశాల విద్యార్థులకు రూ.10,000ల విలువ చేసే క్రీడా పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డా. భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడా పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ దాతలకు, ఈ కార్యక్రమ నిర్వహణకు కృషి చేసిన అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీ వాసుదేవులకు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో వైభవంగా నృత్య స్రవంతి నృత్య కళాక్షేత్రం వార్షికోత్సవ వేడుకలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నృత్య స్రవంతి కూచిపూడి నృత్య కళాక్షేత్రం వరంగల్ 32వ వార్షికోత్సవ వేడుకలు భువనగిరి సమీపంలోని మానేపల్లి హిల్స్ పై ఉన్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కళ్యాణ మండపంలో ఆదివారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నృత్యంలో శిక్షణ పొందుతున్న 65 విద్యార్థులు, 28 నృత్యంశాలను నాలుగు గంటల పాటు ప్రదర్శించి ఆహుతుల ప్రశంసలందుకున్నారు. నృత్య స్రవంతి కూచిపూడి నృత్య కళాక్షేత్రం అధ్యక్షురాలు తాడూరి రేణుక "స్వర్ణగిరి నృత్యోత్సవం–2024"పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సతీమణి ముప్పవరపు ఉష పాల్గొని మాస్టర్ ఆఫ్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ కూచిపూడి నృత్యంలో పూర్తిచేసిన కళాక్షేత్రం సీనియర్ విద్యార్థులు రాముల చందన, ఈటూరి సాయి చరణ్ లను శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి కూచిపూడి నృత్యంలో సర్టిఫికెట్ కోర్స్ పూర్తిచేసిన విద్యార్థులకు ఉషా నాయుడు ప్రశంశాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నృత్య స్రవంతి కూచిపూడి నిత్య కళాక్షేత్రం ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, ఉపాధ్యక్షులు ఈటూరి సాయి చరణ్, స్వర్ణగిరి ఆలయ మేనేజర్ అమర్నాథ్ తో పాటు రాముల వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా రాచకట్ల లక్ష్మణ్ సుధాకర్ వ్యవహరించారు.

# బంధన్ హాస్పిటల్ పై డీఎంహెచ్ఓకు ఫిర్యాదు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బంధన్ హాస్పిటల్ లో తనకు జరిగిన అన్యాయంపై హనుమకొండ డీఎంహెచ్ఓ అప్పయ్యకు జర్నలిస్టు కృష్ణ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ అప్పయ్య మాట్లాడుతూ జర్నలిస్టు కృష్ణ ఇచ్చిన బంధన్ హాస్పిటల్ ఫిర్యాదుపై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విచారణలో హాస్పిటల్ యాజమాన్యం తప్పు చేసినట్లు రుజువైతే హాస్పటల్ లైసెన్స్ సైతం రద్దు చేస్తామని పేర్కొన్నారు. కాగా, వినతి పత్రం ఇచ్చే సమయంలో వరంగల్ తూర్పు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వికారాబాద్ కలెక్టర్ పై దాడి సరికాదు



**వరంగల్ వాయిస్, హనుమకొండ** : విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి, కొడంగల్ డెవలప్ మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని టీజీటీఏ తరఫున టీజీటీఏ రాష్ట్ర నాయకులు తీవ్రంగా ఖండించారు. దీనికి నిరసనగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రేపు జిల్లా ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన చేపడతారని తెలిపారు. అదే విధంగా దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. జిల్లా అత్యున్నత అధికారి అయిన కలెక్టర్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరారు. చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్య అని దానికి టీజీటీఏల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర నాయకులు ముహమ్మద్ ఇక్బాల్, విక్రమ్ కుమార్, బండి నాగేశ్వర్ రావు తెలిపారు.

# ఘనంగా యూబీఐ 106వ ఫౌండేషన్ డే



**వరంగల్ వాయిస్, కాజీపేట :** యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా కాజిపేట బ్రాంచ్ లో సోమవారం 106 వ ఫౌండేషన్ డే సందర్భంగా యూనియన్ బ్యాంకు అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ సురేష్ హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఖాతా దారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ న్యూస్ పై అప్రమత్తంగా ఉండాలి

## ◆ సీనియర్ జర్నలిస్ట్ గోపగాని సప్తగిరి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఫేక్ న్యూస్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సీనియర్ జర్నలిస్ట్ గోపగాని సప్తగిరి అన్నారు. సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని సీడీఓఈలో గల జర్నలిజం విభాగంలో జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించడం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ గోపగాని సప్తగిరి "ఫ్యాక్ట్ చెకింగ్ ఆఫ్ ఫేక్ న్యూస్" ( తప్పుడు వార్తల పై వాస్తవ తనిఖీ ) అనే అంశంపై సుదీర్ఘమైన ఉపన్యాసాన్ని ఇస్తూ వెబ్ ప్రపంచాన్ని తప్పుడు సమాచారం ముంచెత్తి వేస్తోందని.. సమాజానికి ఇదో సవాల్ గా మారిందని గూగుల్ న్యూస్ ఇనిషియేటివ్ ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ సప్తగిరి గోపగాని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ కు చెక్ పెట్టడానికి గూగుల్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఫ్యాక్ట్ చెకింగ్ కు సంబంధించిన టూల్స్ వినియోగించుకోవడం ద్వారా సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ న్యూస్ ను అరికట్టవచ్చని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులకు ఫ్యాక్ట్ చెకింగ్ పై సప్తగిరి అవగాహన కల్పించారు. ఫేక్ న్యూస్ కనిపెట్టడానికి.. వాటి మూలాలు కనుక్కోవడానికి అవసరమైన పలు టూల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ శంకర్, డాక్టర్ చిరంజీవి, జర్నలిజం మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లంబింగ్ సామాను దొంగల అరెస్ట్



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ఏనుమాముల పరిధిలోని శ్రీ వైష్ణవి ట్రేడర్స్ సానిటరీ షాపులో చోరీ చేసిన నిందితులను సోమవారం ఏనుమాముల పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలు తెలిపిన ప్రకారం అక్టోబర్ 16న అర్ధరాత్రి 100 ఫీట్స్ రోడ్డు శ్రీ పుష్ప రాజ్ కన్వేన్షన్ హాల్ ప్రక్కన గల శ్రీ వైష్ణవి ట్రేడర్స్ సానిటరీ షాపులో అర్ధ రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగుల గొట్టి లోనికి ప్రవేశించి సుమారు లక్ష యాభై వేల రూపాయల విలువ గల ప్లంబింగ్ సామాన్ల ను దొంగలించారు. శ్రీ వైష్ణవి ట్రేడర్స్ యజమాని యెలుగం సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఏనుమాముల పోలీసులు దొంగతనం చేసిన నేరస్థులైన పల్లకొండ ఉపేందర్, కటకం ప్రణయ్ లను సోమవారం బాలాజీ నగర్ జంక్షన్ దగ్గర పోలీసులు అరెస్ట్ చేసి చోరీ చేసిన సొత్తును రికవరీ చేసి నిందితులను రిమాండ్ కు తరలించారు. ఈ కేసును చేధించడంలో ప్రతిభ కనబరిచిన ఏనుమాముల ఎస్సై శ్రీకాంత్, క్రైమ్ కానిస్టేబుల్ విజయ్, సిబ్బందిని ఇన్ స్పెక్టర్ రాఘవేందర్ అభినందించారు.

# విద్యార్థులు ప్రణాళికతో చదవాలి

## హనుమకొండ సీఐ సతీష్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యార్థులు మారకద్రవ్యాలకు, సైబర్ క్రైమ్ లకు దూరంగా ఉండాలని హనుమకొండ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ నయీంనగర్ లోని మోషన్ కాలేజీలో విద్యార్థులకు కెరియర్ గైడన్స్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ నేటి రోజుల్లో యువత సెల్ ఫోన్ పట్ల అప్రమత్తంగా ఉంటూ, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. నగరంలోని విద్యార్థులు ఎక్కువగా డ్రగ్స్ కు, గంజాయి వాటికి బానిసలుగా మారుతున్నారని, దీని వలన విద్యార్థుల జీవితాలు వారి కుటుంబాలు నాశనం అవుతాయన్నారు. విద్యార్థులు తమతో తామే పోటీ పడుతు గతం కంటే ఇంకా మంచి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, ఏవో మురళి తదితరులు పాల్గొన్నారు.

# కాశిబుగ్గ పద్మనగర్ పద్మశాలి కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ పద్మ నగర్ మార్కండేయ భవనంలో పద్మశాలి పరపతి సంఘం కార్యవర్గ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఈ కమిటీకి ముఖ్యఅతిథిా డాక్టర్ గోనె జగదీశ్వర్, 20 డివిజన్ పద్మశాలి అధ్యక్షుడు ములుక సురేష్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గంజి సాంబయ్య, పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షులు డాక్టర్ మామిడి ఈశ్వరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ సారంగపాణి, ప్రధాన కార్యదర్శి దూడం అనిల్, కోశాధికారి వడ్డేపల్లి శ్రీనివాస్, గడ్డం రమేష్, కార్యవర్గ గౌరవ అధ్యక్షుడు గుండేటి నరేంద్ర కుమార్, సహాయ కార్యదర్శి పిట్టల శివకృష్ణ, ఆర్గనైజర్స్ ఆడెపు సాంబయ్య, కోట చిన్న సారంగం, బొప్పరాతి శ్రవణ్ కుమార్, జోగు శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు జంగం సదానందం, కుసుమ ఉపేందర్, కుసుమ హరికృష్ణ, మార్త భాస్కర్, కోట సతీష్, కోట భాస్కర్, మాటేటి ఆదిత్య సాయి,బొప్పరాతి నగేష్, గౌరవ సలహాదారులు గంజి సాంబయ్య, పిట్టల ఉపేందర్, గొనె జగదీశ్వర్, బైరి రఘుపతి, మాటేటి అశోక్ కుమార్, కూరపాటి మోహన్, ములక సురేష్,కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.

# పీడీఎస్ బియ్యం పట్టివేత



**వరంగల్ వాయిస్, నెక్కొండ :** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా డంప్ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంపై టాస్క్ఫోర్స్ పోలీసులతో పాటు నెక్కొండ పోలీసులు సోమవారం మహ్మద్ పాషాను పట్టుకున్నారు. వివరాలు తెలిపిన ప్రకారం మహ్మద్ పాషా వద్ద నుంచి మొత్తం 110.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని (సుమారు) రూ.2,76,250/– స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు విచారణలో తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి కొనుగోలు చేసిన పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం నిందితులతో పాటు సొత్తును నెక్కొండ పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీలో టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ జి.బాబులాల్, టాస్క్ ఫోర్స్ బృందం, నెక్కొండ పోలీసులు పాల్గొన్నారు.



**కష్టేఫలి.. కృషితో నాస్తి దుర్భిక్షం.. అనే పెద్దల మాటలు ప్రజా వైద్యుడు కొలిపాక వెంకటస్వామి నిజ జీవితానికి సరిగ్గా సరిపోతాయి. అందరిని కలుపుకుపోయే తత్వం కలిగిన ఆయన మానవత్వంతో పేదలకు సహాయపడుతున్నారు. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ గా ఖ్యాతి గడించిన ఆయన బహు రూపాల్లో సేవలను అందిస్తున్నారు. ప్రభుత్వ డాక్టర్ ఉద్యోగాన్ని వదిలి సమాజసేవలో నిమగ్నమైన వెంకటస్వామి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బాసటగా నిలుస్తున్నారు. సామాజిక అంశాలను తమ కార్యాలుగా ఎంచుకొని ముందుకెళ్తున్నారు.**

ప్రభుత్వ శాఖల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారందిరికీ 'పాత పెన్షన్' విధానాన్ని అమలు చేయించేందుకు కొలిపాక వెంకటస్వామి నిరంతరం పోరాటమే చేస్తున్నారు. ప్రతి ఒక్కరికి గుణాత్మకమైన విద్య, సంపూర్ణ ఆరోగ్యం కోసం పాటుపడుతున్నారు. నకిలీ డాక్టర్ల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తున్నారు. అలాగే, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ముఖంలో వెలుగు నింపే పనిలో డాక్టర్ కొలిపాక వెంకటస్వామి నిమగ్నమై, అందుకు అనుగుణంగా పనిచేస్తున్నారు. సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ డాక్టర్ వెంకటస్వామి అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలకు వినతి ప్రతాలు సమర్పంచారు.

# కారుణ్యమూర్తి.. కొలిపాక వెంకటస్వామి



- పేదల వైద్యుడిగా గుర్తింపు
- సమాజ సేవలో నిమగ్నం
- పాత పెన్షన్ విధానం కోసం పోరాటం
- తన సేవలకు వైద్యరత్న పురస్కారం

గడ్డం కేశవమూర్తి

### కుటుంబ నేపథ్యం..

వరంగల్ మహానగరంలోని కాజీపేటలో కొలిపాక జయ, శంకరయ్య దంపతులకు 1974 ఫిబ్రవరి 13న వెంకటస్వామి జన్మించారు. వీరు ముగ్గురు అన్నదమ్ములు. పెద్ద తమ్ముడు ప్రసాద్ మెన్స్ బ్యూటీ పార్లర్ నడుపుతుండగా, చిన్న తమ్ముడు ప్రకాష్ సామాజికవేత్తగా పనిచేస్తున్నారు. వీరి తండ్రి బార్బర్. తల్లి టైలర్, వెంకటస్వామి ఐదో తరగతి నుంచే కులవృత్తి చేసుకుంటూ స్వశక్తితో వైద్య విద్యను పూర్తి చేశారు. జనరల్ ఫిజీషియన్ చదివిన డాక్టర్ శ్రీలతను ఆయన వివాహం చేసుకున్నారు. కూతురు శ్రీజ వాజ్ఞయి పదో తరగతి, కుమారుడు వివేక్ మాన్వీహాస్ ఏడో తరగతి చదువుతున్నారు. క్షౌరశాల నిర్వహించి తనువు చాలించిన ఆయన తండ్రి మృతదేహాన్ని కేఎంసీకి అందజేసి ఆదర్శంగా నిలిచారు.

### విద్యార్థి జీవితం..

విద్యార్థి దశ నుంచే కొలిపాక వెంకట స్వామికి ప్రత్యేక విజన్ ఉన్నది. కష్టపడి చదివి జీవితంలో మంచి ఉద్యోగం సంపాదించాలనే కాంక్ష మెండుగా ఉండేది. ఎప్పుడూ చదువే లోకంగా ఉండేవారు. ఆయన చదువు నిరంతరాయంగా కొనసాగింది. ఒకటో తరగతి నుంచి నాలుగో తరగతి వరకు కాజీపేటలో అభ్యసించారు. ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు మామయ్య ఇంటి వద్ద మంగపేట మండలం కమలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివారు. హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపీసీ చేశారు. వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్, హైదరాబాద్ ఉస్మానియాలో ఎమ్మెస్ (ఆర్థో) పూర్తి చేశారు. జీవితంలో కాలేజ్ లైఫ్ మర్చిపోలేనిది. ప్రతి విద్యార్థి నడవడికను బట్టే ఉన్నత చదువులు ఉంటాయి. కాబట్టే, కొలిపాక వెంకటస్వామి సాధారణ స్థాయి నుంచి అసాధారణ స్థాయికి ఎదిగారు.

### ఆశయం.. లక్ష్యం..


ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులందరికీ 'పాత పెన్షన్' అమలయ్యేలా డాక్టర్ వెంకటస్వామి పోరాడుతున్నారు. ఉద్యోగ విరమణ పొందిన వారందరికీ సహకరించడమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ప్రభుత్వ డాక్టర్ గా పని చేసినంత కాలం నిరుపేదలకు వైద్య సేవలు అందించారు. అందరిచే ఉత్తమ డాక్టర్ గా ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం రిటైర్ అయిన వారందరికీ చేయూతనందిస్తున్నారు. పాత పెన్షన్ విధానాన్ని పోరాడి సాధించుకోవడమే లక్ష్యంగా ముందుకెళుతున్నారు. ప్రతి ఒక్కరికి గుణాత్మకమైన విద్య, నాణ్యమైన వైద్యం అందేలా కృషి చేస్తున్నారు. నకిలీ వైద్య వ్యవస్థ నిర్మూలనకు ఆయన కంకణం కట్టుకున్నారు. సమాజ సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతున్నారు. తమ కార్యకలాపాలను విభిన్న రంగాలకు విస్తరింపజేస్తూ పేదల పక్షాన డాక్టర్ కొలిపాక వెంకటస్వామి నిలుస్తున్నారు. కోవిడ్ విపత్కర సమయంలో జీవిత భాగస్వామి డాక్టర్ శ్రీలతతో కలిసి ప్రాణాలు లెక్క చేయకుండా వైద్య సేవలు అందించి ప్రజల వైద్యుడిగా పేరు గడించారు.

### ఉద్యోగ ప్రస్థానం..

డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ఉస్మానియాలో ఎంఎస్ (ఆర్థో) చేస్తుండగానే 2005 మే 27న ప్రభుత్వ డాక్టర్ గా ఉద్యోగం వచ్చింది. ఆదిలాబాద్ లోని జైనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా మొదట పని చేశారు. గ్రామీణ పేదలకు వైద్య సహాయం అందించి పేదల వైద్యుడిగా గుర్తింపు పొందారు. కరీంనగర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రితో పాటు గోదావరిఖనిలో స్పెషలిస్ట్ డాక్టర్ గా పని చేశారు. జిల్లాలో అత్యధికంగా ఆర్థోపెడిక్ సర్జరీలు చేసి మొదటి స్థానం సంపాదించారు. అనంతరం 2012లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు చేపట్టారు. 2018లో అసోసియేట్ ప్రొఫెసర్ గా పదోన్నతి పొందారు. ఎంజీఎంలో వైద్య సేవలు అందిస్తూనే రిటైర్డ్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ పోరాటానికి శ్రీకారం చుట్టారు. ఆ ఉద్యమాన్ని ఉధృతం చేయాలనే లక్ష్యంతో 2018 సెప్టెంబర్ 14న అసోసియేట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి వెంకటస్వామి రాజీనామా చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజా సమస్యల సాధన కోసం పాటుపడుతున్నారు.

### అవార్డులు..

పేదల వైద్యుడిగా గుర్తింపు పొందిన డాక్టర్ కొలిపాక వెంకటస్వామిని అనేక అవార్డులు వరించాయి. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ.. శతాధిక వృద్ధులకు ఉచిత శస్త్ర చికిత్సలు చేసినందుకు గాను 2017లో అప్పటి ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య చేతుల మీదుగా వైద్యరత్న పురస్కారం అందుకున్నారు. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఉత్తమ వైద్యుడిగా ప్రశంసా పత్రం పొందారు. వీటితో పాటు పలు సంఘాలు, స్వచ్ఛంద సంస్థల నుంచి డాక్టర్ వెంకటస్వామి అనేక అవార్డులు, సత్కారాలు అందుకున్నారు.
















WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, నవంబర్ 11, 2024

# కార్తీకమాస శోభ...

# వెంకన్న జాతర



- 14నుంచే బుగులోని జాతర
- 18దాకా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు
- భారీ సంఖ్యలో పోటెత్తనున్న భక్తులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**వరంగల్ వాయిస్, రేగొండ :** గండాలు కడతేర్చు ఓ వెంకన్న అని భక్తజనం ప్రణమిల్లె సమయం ఆసన్నమైంది. బుగులోని వేంకటేశ్వర స్వామికి కోరిన కోర్కెలు నెరవేరితే తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకునే తరుణం రానే వచ్చింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన బుగులోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కార్తీకమాసం పునస్కరించుకొని ఈ నెల 14 నుంచి 18 దాకా అంగరంగ వైభవంగా కొనసాగనున్నాయి. ప్రతి ఏటా నవంబర్ మాసంలో కార్తీక పౌర్ణమికి అంగరంగ వైభవంగా ఐదు రోజుల పాటు జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు నాలుగు నుంచి ఐదు లక్షల మంది హాజరై స్వామి వారికి మొక్కులు తీర్చుకుంటారు. ఇందుకోసం ఆలయ అధికార యంత్రాంగం సకల ఏర్పాట్లు చేశారు.





### బుగులోని జాతర చరిత్ర

వెంకటేశ్వర స్వామి ఇద్దరు భార్యలైన పద్మావతి అలివేలు మంగతో కలిసి ఆకాశమార్గన విహరిస్తుండగా అలసట తీర్చుకుందాం అని పద్మావతి తిరుమల తిరుపతి కొండలపై విశ్రాంతికి ఉపక్రమిస్తారు. అక్కడి మహిళలు పాటలు పాడుతూ వడ్లు దంచుకుంటున్న క్రమంలో శబ్దాలకు నిద్ర పట్టని స్వామి వారు బుగులు భయంతో తిరుమలగిరి శివారులోని కొండపైకి వచ్చి విశ్రాంతి తీసుకొని వెళ్లారని నాటి చరిత్ర. దీంతో స్వామివారు నడయాడిన ప్రాంతంగా రెండో తిరుపతిగా ప్రసిద్ధిగాంచిది. స్వామి వారు గుట్టపై ఉన్నప్పుడు వారి ఆచూకీ తెలుసుకునేందుకు గొల్ల కురుమలు అక్కడికి వెళ్లగా వారి గొర్రెలు, చల్ల ముంతలు, పశువులను స్వామి వారు మాయం చేశారని, మళ్లీ స్వామి వారిని కొలువగా గొర్రెలు, పశువులు, చల్ల ముంతలు, యధా స్థానంలోకి వచ్చాయని ఇక్కడి స్థల పురాణం. అందుకే అప్పటి నుంచి ఇక్కడ ప్రతి ఏటా జాతర ఉత్సవాలు జరుగుతున్నాయి.

### జాతరలో చూడదగ్గ ప్రదేశాలు ఇవే..

బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించే భక్తులకు జాతర ఆహ్లాదాన్ని ఇస్తుంది. చుట్టూ పచ్చని చెట్లు ఎత్తైన కొండలు భక్తులను అలరింపజేస్తాయి. బుగులొని కొండలను అనుకుని పాండవుల గుట్ట లు ఉంటాయి. పాండవుల గుట్ట అందాలు పర్యాటకులను అబ్బురపరుస్తాయి. కచ్చిరు బండలు, గొంతెమ్మ సొరిక, మేకల బండలు, పాండవులు వెలిసిన ప్రాంతం, గుట్టల వెనుక భాగంలో ద్వంసకుంట అందాలు పర్యాటకులను మంత్ర ముగ్ధులను చేస్తాయి. పాండవుల గుట్టలో శని, ఆదివారం రోజుల్లో అటవీ శాఖ, టూరిజం శాఖ ఆధ్వర్యంలో రాక్ క్లైబింగ్ నిర్వహిస్తారు. ద్వంస కుంట ప్రాంతంలో నైట్ క్యాంప్ నిర్వహించేందుకు అటవీ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. దూర ప్రాంతాల ప్రజలకు ఇక్కడికి చేరుకునేందుకు భూపాలపల్లి, పరకాల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు, రేగొండ నుంచి నిత్యం ఆటోలు ఉంటాయి.

### బ్రహ్మోత్సవాల్లో కార్యక్రమాలు

- **14న స్వామివారి ఊరేగింపు, సాయంత్రం స్వామి వారి కళ్యాణం, తదుపరి గుట్టపైకి స్వామిని మేళ తాళాలతో తీసుకెళ్లుట.**
- **15న స్వామివారి అభిషేకం, దైవదర్శనాలు. 16న స్వామివారి కి ఏనుగు, గుర్రం వాహనాలపై తిరుగుట, భక్తులు మొక్కులు చెల్లించుట.**
- **17న నిత్య పూజలు, మ్రొక్కుబడులు చెల్లించుట 18న నిత్య పూజలు, మ్రొక్కుబడులు చెల్లించుట, మధ్యాహ్నం మేళ తాళాలతో స్వామివారిని గుట్టపై నుండి కిందకు దింపుట**

### జాతరకు ఏర్పాట్లు పూర్తి

**- జాతర కమిటీ చైర్మన్ వెంకటస్వామి**



ఈనెల 14 నుంచి 18 వరకు జరిగే బుగులోని జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.. నీటి వసతి, విద్యుత్, లైటింగ్, డెకరేషన్ చేశాం. ప్రత్యేక దర్శనం టికెట్ కౌంటర్ నుంచి గర్భాలయం వరకు నీడ కోసం ఏర్పాటు చేశాం.

### భక్తుల కోసం సకల సౌకర్యాలు

**- జాతర ఈవో బిల్లా శ్రీనివాస్..**



జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. దేవాదాయ శాఖ నుంచి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాం. అదే విధంగా జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం..

# ప్రజల సంక్షేమమే పరమావధి

- మంత్రి కొండా సురేఖ పునరుద్ఘాటన
- జనం నుంచి వినతుల స్వీకరణ
- ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల సహకారంతో సాధ్యమైనంత త్వరలో వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కార్యాచరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం ఓ సిటీలోని క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో మంత్రి సురేఖ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఉదయం క్యాంప్ ఆఫీసుకు చేరుకున్న మంత్రి ఒక్కొక్కరిగా ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు క్యాంప్ ఆఫీసు కార్యాలయానికి చేరుకుని తమ సమస్యలను మంత్రికి వివరించారు. అధికారులతో ఫోన్ లో మాట్లాడి చాలా వరకు సమస్యలను మంత్రి సురేఖ అక్కడిక్కడే పరిష్కరించారు. గతంలో అధికారులకు నివేదించి, పరిష్కారానికి నోచుకోని విజ్ఞప్తులపై ఆరా తీసిన మంత్రి, సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. గతంలో వచ్చిన దరఖాస్తులు, వాటిలో పరిష్కారానికి నోచుకున్నవి, పలు కారణాలతో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పై మంత్రి సురేఖ ఆరా తీశారు. ఆ యా శాఖల అధికారులతో మాట్లాడి ప్రాధాన్యత క్రమంలో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. మంత్రి సురేఖ ఓపిగ్గా తమ సమస్యలను విని పరిష్కారం చూపినందుకు ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజలే ప్రథమ ప్రాధాన్యమని, ప్రజల సంక్షేమమే పరమావధి అని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు. వరంగల్ తూర్పులోనూ, హైదరాబాద్ లోనూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో వుంటానని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.



# 32వ డివిజన్ లో కులగణన

### పాల్గొన్న కార్పొరేటర్ పల్లం పద్మ రవి

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 32వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన కులగణన సర్వే కార్యక్రమాన్ని సోమవారం కోయ వాడలో నిర్వహించారు. అధికారులు చేపడుతున్న సర్వేను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతం కార్పొరేటర్ పద్మ మాట్లాడుతూ మీ ఇంటికి వచ్చిన వారికి పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు. దేశంలో మొట్టమొదటి సారిగా మన తెలంగాణలోనే జరుగుతున్న కులగణన సర్వేకి అందరూ సహకరించాలన్నారు. దీని ద్వారా బీసీ, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు ఆర్పీలు సంధ్య, స్రవంతి, వినోద, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com